# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.07-10-2019.**

## <u>'స్పందన' కార్యక్రమంలో భాగంగా 80 ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమీషనర్ గారు</u>

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌ॥ సి.ఎం. శ్రీ వై.ఎస్.జగన్మోహనరెడ్డి గారి ఆలోచనల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి గారి ఉత్తర్వులు ప్రకారం నగర పోలీస్ కమీషనర్ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ది.1.7.19 నుండి (ప్రతి సోమవారం) పోలీస్ కమీషనర్ కార్యాలయంతో పాటు విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఆయా జోన్‌లు, సర్కిల్ కార్యాలయాల్లో మరియు పోలీస్‌స్టేషన్‌లలో **<u>'స్పందన'</u>** (ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేధిక) కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటూ వివిధ ఫిర్యాదులు, సమస్యలు, విజ్ఞప్తులు, వినతులు మరియు సూచనలతో పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించే వారితో నేరుగా మాట్లాడటం జరుగుతుంది. ఆయా సమస్యలను తెలుసుకోవడంతో పాటు దానికి సంబంధించిన రసీదును ఇచ్చి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మేమున్నామని ప్రజలకు భద్రత మరియు భరోసా పోలీస్ శాఖ కల్పించడం జరుగుతుంది. ఒక వేళ పరిష్కారానికి ఆస్కారం లేని ఫిర్యాదులు వస్తే కారణాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయడం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పోలీస్ శాఖ చేపట్టిన ఈ స్పందన కార్యక్రమంలో ప్రజలు నిర్భయంగా పాల్గొని పోలీసు శాఖ అందించే సేవలు వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాము.

**ఈ నేపథ్యంలో ది.07.10.2019న పోలీస్ కమీషనర్ గారి కార్యాలయంలో మరియు పోలీస్‌స్టేషన్‌లలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి బాధితుల నుండి 80 ఫిర్యాదులను స్వీకరించి వాటి సత్వర పరిష్కారానికి నూతన ఆధునిక పద్దతి వీడియో కాన్ఫరెన్ విధానం ద్వారా పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి శ్రీ ఎస్.హరికృష్ణ ఐపిఎస్ గారు సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్.హెచ్.ఒ లతో అప్పటికప్పుడే ఫిర్యాదు గురించి వివరించి సత్వరమే చర్య తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.**

పోలీస్ కమీషనర్ గారి కార్యాలయంలో **69** ఫిర్యాదులు, కమీషనరేట్ పరిధిలోని జోన్‌లు, సర్కిల్ కార్యాలయాల్లో మరియు పోలీస్‌స్టేషన్‌లలో **11** ఫిర్యాదులను వెరసి మొత్తం **80** ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...స్పందన కార్యక్రమం ద్వారా ప్రజలనుండి మంచి స్పందన వస్తుందని ఇప్పటికి పన్నెండు స్పందన సోమవారాలు జరిగాయని, ఈ రోజు పదమూడవ వారం జరుగుతుందని. ఈ స్పందన ద్వారా వచ్చే బాధితులకు సత్వర పరిష్కారానికి నూతనంగా ఆధునిక పద్దతి ద్వారా అన్ని పోలీస్‌స్టేషన్‌లతో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా లింక్ చేసి సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్.హెచ్.ఒ లతో నేరుగా ఫిర్యాదు గురించి మాట్లాడి రెండు రోజు లేదా వారం రోజులలోపు సత్వరమే చర్య తీసుకుని పరిష్కరించే విదంగా ఆదేశించడం జరుగుతుందని, ఇప్పటి వరకు స్పందన ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం చేయడం వలన బాధితులు నేరుగా వచ్చి వారికి న్యాయం జరిగిందని సంతృప్తిని వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు.

ఈ రోజు స్పందన ద్వారా **80** ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో ఎక్కువగా **26**-ఫిర్యాదులు భార్యాభర్తలు మరియు కుటుంబ కలహాలకు సంబంధించినవి, **23**-ఫిర్యాదులు నగదు లావాదేవీలకు సంబంధించినవి, **6**-పిర్యాదులు సివిల్ వివాదాలకు సంబంధించినవి, **5**-ఫిర్యాదు అద్దె వివాదంకు సంబంధించినది, **4**-ఫిర్యాదులు వివిధ మోసాలకు సంబంధించినవి, **2**-ఫిర్యాదు కేసు నమోదు చేసి త్వరిత గతిన దర్యాప్తు చేయుటకు సంబంధించినవి, **1**-ఫిర్యాదు దొంగతనానికి సంబంధించినది, **13**-ఫిర్యాదులు ఇంటి ప్రక్కవారితో మరియు ఇతర చిన్న చిన్న వివాదాలకు సంబంధించినవి స్వీకరించగా, ఆస్థి మరియు స్థల తగాదాలకు సంబంధించి ప్రీ లిటికేషన్ కౌన్సిలింగ్ ఫారంకు (పి.ఎల్.సి.ఎఫ్) పంపి సంబందిత అధికారుల ద్వారా సదరు ఫిర్యాదులను పరిష్కారానికి పంపించడం జరుగుతుందని మరియు క్రిమినల్ కేసులకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపి వాటిని ఒక వారం రోజుల లోపు పరిష్కరించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం ఇవ్వడం జరిగినదని పోలీస్ కమీషనర్ గారు తెలిపినారు. ఉదయం 10.30 గంటల నుండి ఎడతెరపి లేకుండా మద్యహ్నం 3 గంటల వరకు ఫిర్యాది దారులు వస్తూనే ఉన్నారు.

ది.30.09.2019న పోలీస్ కమీషనర్ గారి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ గారు స్వయంగా నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సబంధించి మొత్తం-**102** ఫిర్యాదులు అందగా, వాటిల్లో **90** ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. వాటిలో ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేసినవి-**7** ఫిర్యాదులు, ఆస్థి వివాదాలు, చిన్న చిన్న వివాదాలు సంబంధించి రాజీపడినవి మొత్తం-**83** ఫిర్యాదులు కాగా **12** ఫిర్యాదులు పరిష్కరించవలసి ఉన్నది.

-- xx --